# సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

- బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం
- ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



అమీన్‌పూర్ : కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు బృందం, నవంబర్ 19 : ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఐలాపూర్, ఐలాపూర్ తండా, పటేల్‌గూడ, కిష్టారెడ్డి పేట గ్రామా ల పరిధిలోని వివిధ కాలనీల్లో ఎమ్మెల్యే రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను జోడెద్దులలా పరిగెత్తిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుపుతున్నారన్నారు.

**అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో..**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అమీన్‌పూర్ మున్సిపల్‌లోని మధురానగర్, శ్రీసాయిరాంనగర్ తదితర కాలనీల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమాల్లో అమీన్‌పూర్ జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహాగౌడ్, సర్పంచులు కృష్ణ, నితీశాశ్రీకాంత్, మల్లేశ్, రవి, ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు, కార్యకర్త లు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**బీజేపీ సీనియర్ నాయకుడు బీఆర్ఎస్‌లో చేరిక**


రామచంద్రాపురం భారతీనగర్ డివిజన్‌లోని బొంబాయికాలనీకి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు సంజీవ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గురజాల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలోకి చేరిన సంజీవ్, సోహైల్, శంకర్, భరత్‌గౌడ్‌కు ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు. అంతకుముందు ఎల్ఐజీలోని నాయకు లు సంజీవ్ ఇంటి ఎదుట ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించి పెద్ద ఎత్తున్న ర్యాలీగా బొంబాయికాలనీకి వచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సపాన్‌దేవ్, శ్రీనివాస్‌గౌడ్, ఆదర్శ్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, చంద్రశేకర్‌రెడ్డి పాల్గొన్నారు.



పటాన్‌చెరు : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్



జిన్నారం: ఊట్లలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



బొల్లారం : బాలాజీ నగర్ లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కౌన్సిలర్లు చంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డిలు



రామచంద్రాపురం : బీజేపీ సీనియర్ నాయకుడు సంజీవ్‌తో పాటు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే



బొల్లారం : వినాయక్ నగర్ లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తున్న ఆనంద్ కృష్ణారెడ్డి



రామచంద్రాపురం : ఓల్డ్ ఆర్సీపురంలో ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్, బీఆర్ఎస్ నాయకుడు గూడెం మధుసూదన్‌రెడ్డి




అమీన్‌పూర్ : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



జిన్నారం : బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



గుమ్మడిదల : అన్నారంలో ఓటేయాలని కోరుతున్న ఇన్‌చార్జి సర్పంచ్ మురళీ, గ్రామకమిటీ అధ్యక్షుడు రుక్మారెడ్డి



రామచంద్రాపురం : భారతీనగర్ మ్యాక్‌సొసైటీలో ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

# అన్ని పండుగలను గౌరవిస్తున్న సర్కార్ మాది

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, నవంబర్ 19 : అన్ని పండుగలను గౌరవిస్తున్న సర్కార్ బీఆర్ఎస్ మాత్రమేనని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని సాకిచెరువు కట్టపై బీహార్, యూపీ, ఛత్తీస్‌గఢ్ వాసులు పవిత్రంగా జరుపుకునే ఛట్ పూజా కార్యక్రమాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేశారు. ఉత్తర భారతీయులతో కలిసి సూర్యభగవానుడిని కొలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భిన్నమైన సంస్కృతి సంప్రదాయాల సమహారం మినీ ఇండియా అన్నారు. సీఎం కేసీఆర్ అన్ని రాష్ట్రాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో యూపీ మాజీ ఎమ్మెల్యే మనోజ్‌కుమార్, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, గూడెం మధుసూదన్‌రెడ్డి, అఫ్జల్, సందీప్‌షా, సంజయ్ సింగ్, జై కిషన్ పాల్గొన్నారు.



ఛట్ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**చెరుకు గడల పంపిణీ**

గుమ్మడిదల, నవంబర్ 19 : ఛట్‌పూజలకు పంచాయతీ పాలకులు చెరుకు గడలను పంపిణీ చేశారు. ఆదివారం మండలంలోని బొంతపల్లి పారిశ్రామిక వాడలో ఒడిశా, మద్యప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఛాట్ పూజలకు పాలకులు చెరుకుగడలను పంపిణీ చేశారు.

**ఛట్ పూజల్లో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్**

బొల్లారం, నవంబర్ 19 : బొల్లారం పారిశ్రామికవాడలోని బీహార్, ఒడిశా,ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోచమ్మ బస్తీలోని సూర్య భగవాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బీఆర్ఎస్‌కు హెవీడ్రైవర్స్ అసోసియోషన్ మద్దతు

గుమ్మడిదల, నవంబర్ 19: సీఎం కేసీఆర్ సర్కారుకే మా మద్దతు అంటూ హెవీడ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు హామీ ఇచ్చారు. ఆదివారం గుమ్మడిదలలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అసోసియేషన్ నాయకులతో సమీక్ష నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను, ఎమ్మెల్యే ప్రకటించిన నవరత్నాల మ్యానిఫెస్టోను వివరించారు. సీఎం కేసీఆర్ సర్కారుతోనే రోడ్లు విశాలంగా అయ్యాయని తెలిపారు. బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించి పటాన్‌చెరు గడ్డపై గులాబీజెండాను ఎగురవేసే బాధ్యత తీసుకోవాలని కోరగా దీనికి వారు సంపూర్ణ మద్దతు పలికారు.




అసోసియోషన్ నాయకులతో మాట్లాడుతున్న గోవర్ధన్‌రెడ్డి